## మృతుని కుటుంబానికి మ్యాచింగ్ గ్రాంట్ చెక్కు పంపిణీ



**మందమర్రి, జూలై 24 (నేటి ప్రభాతా సూర్య)**

మందమర్రి ఏరియాలోని కేకే-5 గనిలో కోల్ కట్టర్‌గా పనిచేస్తూ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన మోకనపల్లి లక్ష్మణ్ కుటుంబానికి సానుభూతిగా మ్యాచింగ్ గ్రాంట్ అందజేశారు. గురువారం కేకే-5 గనిలో నిర్వహించిన కార్యక్రమంలో మృతుని భార్య సరితకు రూ.15,87,000 విలువైన చెక్కును కేకే గ్రూప్ ఏజెంట్ డి. రాంబాబు అందజేశారు. ఇందులో సంస్థ తరపున రూ.7,50,000 మరియు ఉద్యోగుల సహకారంతో సేకరించిన రూ.7,87,000 ఉన్నాయి. ఈ సందర్భంగా మాట్లాడిన రాంబాబు గారు, సంస్థ తరపున ఇచ్చిన మొత్తాన్ని ఫిక్స్డ్ డిపాజిట్ పత్రంగా అందజేశామని, దీనిని జాతీయ బ్యాంకులో భద్రపర్చుకొని కుటుంబ అవసరాలకు వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమం లో గని మేనేజర్ శంభూనాథ్ పాండే, రక్షణాధికారి రమేష్, సంక్షేమ అధికారి ఏ. రవళి, గుర్తింపు సంఘం బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర, ఫిట్ కార్యదర్శి గాండ్ల సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## పొంచి ఉన్న విద్యుత్ ప్రమాదంలో స్కూల్ పిల్లలు



**మంచిర్యాల జిల్లా, జూలై 24 (నేటి ప్రభాతా సూర్య):**

మందమర్రి పట్టణంలోని దీపక్ నగర్‌లో ఒక ప్రాథమిక పాఠశాల ఎదుట ఉన్న భారీ యాప చెట్టు స్థానికులకు ఆందోళన కలిగిస్తోంది. చెట్టు కొమ్మలు నేరుగా విద్యుత్ స్తంభానికి సంబంధించిన ప్రధాన వైర్లను తాకుతూ ఉండడంతో, వర్షం లేదా గాలి వచ్చినప్పుడు వైర్లు ఒకదానికొకటి తగలడం ద్వారా స్పార్కులు, మంటలు చెలరేగే పరిస్థితి ఏర్పడుతోంది.
ఈ పరిణామంతో స్కూలుకు వచ్చే విద్యార్థులు తీవ్ర ప్రమాదంలో ఉన్నారన్న భయం స్థానికుల్లో నెలకొంది. ముఖ్యంగా పాఠశాల ప్రధాన ద్వారం కూడా అదే ప్రాంతంలో ఉండటంతో విద్యార్థులు రోజూ ఆ ముప్పు కబళే మార్గంలో ప్రవేశిస్తున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రమాదం గురించి పలు మార్లు సంబంధిత విద్యుత్ శాఖ అధికారులకు నివేదించినా, వారి నుంచి స్పందన లేకపోవడం నిరాశను కలిగించిందని వాస్తవికులు చెబుతున్నారు. "అసలే వర్షాకాలం.. ఎప్పుడు ప్రమాదం జరుగుతుందో తెలియదు. అప్పుడు దానికి బాధ్యత ఎవరిది?" అంటూ స్థానికులు బహిరంగంగా ప్రశ్నిస్తున్నారు. అధికారులు వెంటనే స్పందించి విద్యుత్ తీగలను చెట్టుకి తాకకుండా చర్యలు తీసుకోవాలని, లేకపోతే ఎవ్వరూ ఊహించలేని ప్రమాదం చోటుచేసుకోవచ్చని హెచ్చరిస్తున్నారు.

## అమావాస్య అన్నదానం




**నేటి ప్రభాతా సూర్య, జూలై 24:**

కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో అమావాస్యను పురస్కరించుకొని అన్నదాన కార్యక్రమం పోచమ్మ ఆలయ ప్రవేశ ద్వారం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ప్రతి నెల అమా వాస్య రోజున అన్నదనం కార్యక్రమం వైశ్య నాయకులు తెలియ జేశారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నంగునూరు శ్రీనివాస్ గుప్తా, మరి మల్ల వెంకటేశం గుప్తా, సిద్ది చక్రధరూ గుప్తా, కృష్ణమూర్తి గుప్తా, సిద్ది శ్రీధర్ గుప్తా, ఓర విట్టల్ గుప్త, తుప్తేవార్ శివకుమార్ గుప్తా, రాము గుప్తా, కాపర్తి శ్రీధర్ గుప్తా, బొందుగుల రాజేందర్ గుప్తా పలువురు యువ నాయకులు పాల్గొన్నారు.

## జెడ్పిటిసితో సహా అన్ని స్థానాలు కైవసం చేసుకోవాలి



### మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిళ్ళ రమేష్.. గన్నేరువరంలో స్థానిక సంస్థల కార్యశాల సమావేశం

**కరీంనగర్ (గన్నేరువరం)- నేటి ప్రభాత సూర్య:**

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో జడ్పిటిసి తో సహా అన్ని ఎంపీటీసీ, సర్పంచ్ స్థానాలను బిజెపి అభ్యర్థులు కైవసం చేసుకోవాలని మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిళ్ళ రమేష్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు తిప్పర్తి నికేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన స్థానిక సంస్థల ఎన్నికల కార్యశాల కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అధిష్ఠానం టికెట్లు ఇచ్చిన వ్యక్తులకు పార్టీ శ్రేణులంతా సమిష్టిగా కృషిచేసి గెలిపించుకోవాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న అభివృద్ధి సంక్షేమ పనుల గురించి గ్రామాలలో వివరించి ఓటర్లను చైతన్యవంతులను చేయాలని సూచించారు. ప్రతి బూత్ నుండి పార్టీని బలోపేతం చేస్తూ, ప్రజల సమస్యల పై దృష్టి సారించి, వాటిని పరిష్కరించి ఓట్లు రాబట్టుకోవాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు ఏమి ఇవ్వకుండా, ఏ విధంగా ప్రజలను మోసం చేస్తుందో ప్రజలకు వివరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు డాక్టర్ పుల్లెల పవన్ కుమార్, సాయిని మల్లేశం, ముత్యాల జగన్ రెడ్డి, ఏలేటి చంద్రారెడ్డి, సొల్లు అజయ్ వర్మ, అన్నాడి రాజిరెడ్డి, విలాసాగరం రామచంద్రం, పుల్లెల రాము, అధిక సంఖ్యలో వివిధ గ్రామాల కార్యకర్తలు పాల్గొన్నారు.

## దైవ దర్శనాలతో మంత్రముగ్ధులైన జర్నలిస్టు, యువ నాయకులు

### కల్పవృక్ష క్షేత్రంలో శివ దర్శనం, గంగా తల్లి అనుగ్రహం



**షాద్‌నగర్, జూలై 24 (నేటి ప్రభాత సూర్య):**

పుణ్యఫలాలను ప్రసాదించే అమావాస్య దినం సందర్భంగా దైవ దర్శనం చేసుకోవడం ద్వారా శుభం కలుగుతుందని వేదాలు పేర్కొంటున్నాయి. ఈ సందర్భంగా మహబూబ్ నగర్ జిల్లాలోని ప్రముఖ క్షేత్రాలను పర్యటించిన షాద్‌నగర్ జర్నలిస్టుల ,మిత్రబృందం, భక్తి శ్రద్ధలతో పలు దేవస్థానాల్లో దర్శనాలు జరుపుకున్నారు. అడ్డాకుల మండలం కందూర్ గ్రామంలోని శ్రీ పార్వతి సమేత రామలింగేశ్వర స్వామి ఆలయంలో అమావాస్య రోజు పుణ్యదినంగా భక్తుల సందడి కనిపించింది. ఈ ఆలయంలో ఉన్న "కల్పవృక్షాలు "కాశీకి ప్రతిరూపంగా నిలిచాయి. ఆలయ పరిసరాల్లో ఆధ్యాత్మికత పరవశాన్ని కలిగించే శాంతిభావం అలుముకున్నది. ఈ యాత్రలో పాల్గొన్న జర్నలిస్టులు అల్వాల దర్శన్ గౌడ్, గంట్లవెల్లి సుమన్, మిత్ర బృందం శివశంకర్, ఆర్. వినోద్, మూడవత్ శ్రీను, తదితరులు, శివయ్యను కల్పవృక్ష ల దర్శనంతో పాటు కల్పవృక్షాలను పూజించి, మానసిక ఆనందాన్ని పొందినట్లు తెలిపారు.
తరువాత కృష్ణా నదీ తీరంలో బిచ్‌పల్లి వద్ద ఉన్న శ్రీ ఆంజనేయ స్వామి మరియు ఆరుతున్నగంగమ్మ తల్లి, ఆలయాలను దర్శించారు. అనంతరం గద్వాల జిల్లా జోగులాంబ గద్వాలలో ప్రసిద్ధ జోగులాంబ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తుదకు వనపర్తి జిల్లా శ్రీరంగాపురం మండల కేంద్రంలోని శ్రీదేవి భూదేవి సమేత శ్రీరంగనాయక స్వామి ఆలయంలో భక్తిశ్రద్ధలతో దర్శనం చేసి పునీతులైనట్లు వారు పేర్కొన్నారు. "ఈ అమావాస్య సందర్భంగా పుణ్యక్షేత్రాలను సందర్శించడం అదృష్టంగా భావిస్తున్నాం. అమ్మవార్లను, శివయ్య ను, శ్రీ హనుమంతుడి అనుగ్రహంతో మనకు శాంతి, శ్రేయస్సు కలుగాలని ఆశిస్తున్నాం" అంటూ వారు నేటి ప్రభాత సూర్యతో వెల్లడించారు.

## అంగరంగ వైభవంగా దుర్గాభవానిమాత బోనాల మహోత్సవం



**మంచిర్యాల జిల్లా.మందమర్రి, జూలై 24(నేటి ప్రభాతా సూర్య):**

మందమర్రి శ్రీ శ్రీ శ్రీ దుర్గా భవాని దేవాలయ ఆధ్వర్యంలో బుధవారం నాడు శ్రీ విశ్వవాసు నామ సంవత్సర ఆషాడ మాస బోనాల మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఉదయం 10 గంటల నుండి మందమర్రి మార్కెట్ ఏరియాలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం వద్ద ప్రారంభమైన బోనాల ఊరేగింపు, డప్పులు, సప్పులు, శివశక్తులు, పోతురాజులు మరియు స్థానిక కళాకారుల నాట్య నృత్యాలతో మెయిన్ రోడ్డునుండా ప్రబలంగా సాగింది. ఊరేగింపులో మహిళలు భక్తిశ్రద్ధలతో బోనాలు మోసారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన మందమర్రి పట్టణ సీఐ శశిధర్ రెడ్డి, ఎస్ఐ రాజశేఖర్ గారు అమ్మవారి బోనాను స్వయంగా మోసి, భక్తులతో కలిసి దేవాలయం వద్దకు చేరుకొని అమ్మవారికి నైవేద్యం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి నర్సింగ్ భవానీ గారు మాట్లాడుతూ, "అమ్మవారి ఆశీస్సులతో భక్తులందరూ సుఖసంతోషాలతో ఉండాలని, పాడిపంటలు పుష్కలంగా రావాలని మన స్ఫూర్తిగా ప్రార్థిస్తున్నాం" అని తెలిపారు. భక్తులు పెద్దఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఆలయం చుట్టూ పండుగ మూడ్ నెలకొంది..

## చెరువుపై అక్రమాలు: నోటీసులకే పరిమితమైన చర్యలు?



**మందమర్రి, నేటి ప్రభాతా సూర్య, జూలై 24:**

మందమర్రి మున్సిపాలిటీ పరిధిలోని ఊర చెరువు భూమిపై అక్రమ కట్టడాలు వెలిసిన నేపథ్యంలో, సంబంధిత అధికారులు నోటీసులు జారీ చేసినప్పటికీ ఎటువంటి గణనీయమైన చర్యలు తీసుకోకపోవడంపై బహుజన్ సమాజ్ పార్టీ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది.
గత ఏడాది నుంచి ఫిర్యాదులు అందుతున్నప్పటికీ ఇప్పటి దాకా ఎలాంటి చర్యలు తీసుకోకపోవడాన్ని బహుజన్ సమాజ్ పార్టీ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు ముల్కల్ల రాజేంద్రప్రసాద్ గారు ప్రశ్నించారు. "నోటీసులు జారీ చేసి చేతులు దులుపుకున్నారా?" అంటూ మండిపడ్డారు. పూర్తి స్థాయిలో విచారణ జరిపి అక్రమ నిర్మాణాలను తొలగించకపోవడంలో అధికారుల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోందని వ్యాఖ్యానించారు. అదే సమయంలో, ప్రభుత్వ భూములను కాపాడాల్సిన ప్రభుత్వ అధికారులు ప్రబల నాయకుల అండదండల కారణంగా గుండెళ్లు నొక్కి కూర్చున్నారా? అనే సందేహాలకు తావు కలుగుతోందన్నారు. ఊర చెరువును ఆక్రమణల నుంచి రక్షించకపోతే బహుజన్ సమాజ్ పార్టీ పెద్ద ఎత్తున ఉద్యమానికి సిద్ధమవుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గాజుల శంకర్, మండల అధ్యక్షుడు ఎండి మతిన్ ఖాన్, పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ రహీం బాబా, నాయకులు సత్తారపు నారాయణ, షేక్ అలం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు



**కరీంనగర్ (గన్నేరువరం)- నేటి ప్రభాత సూర్య:**

మండల కేంద్రంలో బి ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు గంప వెంకన్న ఆధ్వర్యంలో గురువారం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో భాగంగా కేక్ కట్ చేసి స్వీట్లు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేటీఆర్ ఐటి మంత్రిగా ఉన్నప్పుడు యువతకు ఎంతో ఉపాధి అవకాశాలు కల్పించాడని కొనియాడారు. ఈ కార్యక్రమాలు నాయకులు నేత సుధాకర్ కుసుంబ నవీన, మీసాల ప్రభాకర్, సందే వేణి ప్రశాంత్, కొట్టే భూమయ్య, గొల్లపల్లి రవి అధిక సంఖ్యలో బి ఆర్ ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.

## తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాల ప్రతీక బోనాలు

### శ్రీ సేవ ఫౌండేషన్ అధ్యక్షులు మిడిదొడ్డి నర్సింహ్మా





**హైదరాబాద్, నేటి ప్రభాత సూర్య:**

బోనాల పండుగ తెలంగాణ సంస్కృతీ, సంప్రదాయాలకు ప్రతీక అని శ్రీ సేవ ఫౌండేషన్ అధ్యక్షులు మిడిదొడ్డి నర్సింహ్మా అన్నారు. ఆషాడ బోనాల సందర్భంగా భారత రాష్ట్ర సమితి మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్ ఆధ్వర్యంలో రేణుక ఎల్లమ్మ అమ్మవారి దేవాలయం వద్ద నిర్వహించిన అమ్మవారి పలారం బండి వేడుకలో ఆయన పాల్గొని అమ్మవార్లను దర్శించుకొనిప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశం ఒక గొప్ప సంస్కృతి సాంప్రదాయాల కు నిలయమని దేశంలోని వివిధ రాష్ట్రాలలో అనేక రకాల పండుగలను జరుపుకుంటారని ఇదే విధంగా తెలంగాణ రాష్ట్రానికి వచ్చేసరికి బోనాలు అనునది సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక అని గుర్తు చేశారు.
ఈ కార్యక్రమంలో సతీష్ గౌడ్, కోటి తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు సాయంగా సాయి రైతు బడి




**కరీంనగర్ (గన్నేరువరం)- నేటి ప్రభాత సూర్య:**

మండలంలోని గునుకుల కొండాపూర్ గ్రామానికి చెందిన సుధగోని సాయి తేజ అగ్రికల్చర్ డిప్లమా, ఎంబీఏ పూర్తి చేసి ఆగ్రోస్ సెంటర్ నిర్వహించడంతోపాటు వ్యవసాయంలో నూతన విధానాలను, పంటలపై వచ్చే చీడపీడల నివారణ మార్గాలను, సబ్సిడీ పథకాలను రైతులకు తెలియజేయడానికి సాయి రైతు బడి యూట్యూబ్ ఛానల్, ఇన్‌స్టాగ్రామ్ ప్రారంభించి అనేకమందికి సహాయం చేస్తున్న తరుణంలో 50 వేల మంది సబ్స్క్రైబర్లను పొందిన సందర్భంగా గ్రామంలోని యువకులు ఆయనను గురువారం ఘనంగా సన్మానించి 50%ఎ% సబ్స్క్రైబర్ వేడుకలు నిర్వహించారు. సాయి తేజ కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యువకులు గాజుల శివాజీ, నల్ల మహేష్ గౌడ్, మని చరణ్, సాయి చరణ్, వర్ధన్, ఆశిష్, అజీమ్,రాహీం పాల్గొన్నారు.



